విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం శ్రీ సత్యసాయి 5
గురువారం 25 సెప్టెంబర్ 2025

# జిల్లా అభివృద్ధిలో బ్యాంకర్ల భాగస్వామ్యం ఎంతో కీలకం

- జిల్లా ఆర్థిక ప్రగతికి బ్యాంకర్లు విరివిగా రుణాలు అందించాలి
- 2025-26 ఆర్థిక సంవత్సరంలో మొదటి త్రైమాసికం 2025 జూన్ 30 నాటికి మొత్తంగా రూ.5646.37 కోట్ల రుణాలు మంజూరు
- వ్యవసాయ రుణాలలో రూ.3217 కోట్లు మంజూరు
- ప్రాధాన్యత రంగంలో రూ.4566 కోట్లు మంజూరు
- డిసిసి, డిఎల్ఆర్సి బ్యాంకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్



పుట్టపర్తి, సెప్టెంబర్ 24 (అనంత ప్రభ)
జిల్లా అభివృద్ధిలో బ్యాంకర్ల భాగస్వామ్యం ఎంతో కీలకం. సమాజ ఆర్థికాభివృద్ధి తోపాటు... జిల్లా ఆర్థిక ప్రగతికి బ్యాంకర్లు విరివిగా రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్ బ్యాంకర్లను ఆదేశించారు.

బుధవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ కన్సల్టెటివ్ కమిటీ , డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ బ్యాంకర్స్ సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో జిల్లాలోని అన్ని బ్యాంకులకు మొదటి త్రైమాసికం ముగిసేనాటికి నిర్దేశించిన పలురకాల ఋణ లక్ష్యాలు, సాధించిన ప్రగతిని ఆయా బ్యాంకుల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా ఆర్థిక ప్రగతిలో బ్యాంకర్ల భాగస్వామ్యం, సహకారం ఎంతైనా అవసరమన్నారు.

జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను వార్షికంగా రూ.14051 కోట్ల రుణాలు అందజేయడం లక్ష్యం. కాగా మొదటి త్రైమాసికం జూన్ 30వ తేదీ నాటికి జిల్లా క్రెడిట్ ప్లాన్ క్రింద రూ.5646.37 కోట్ల రుణాలు మంజూరు చేసి 40.18 శాతం ఆర్థిక ప్రగతిని సాధించడం జరిగిందన్నారు. వ్యవసాయ రుణాలలో రూ.3217 కోట్లు మంజూరు చేసి 42.41శాతం, ప్రాధాన్యత రంగంలో రూ.4566 కోట్లు మంజూరు చేసి 37.84 శాతం ప్రగతి సాధించారన్నారు.

పుట్టపర్తి జిల్లా వ్యవసాయ ఆధారిత జిల్లా. ఈ రంగంలో వ్యవసాయ,అనుబంధ రంగాలలో రుణాలను విరివిగా అందజేయాలన్నారు. సి సి ఆర్ సి రుణాలలో అనుకున్న మేర లక్ష్యాలను సాధించలేదని, ఇందులో నిర్దేశిత లక్ష్యాలను తప్పనిసరిగా అధిగమించాలన్నారు.

ఇతర ప్రాధాన్యతా రంగాలలో భాగంగా ఎంఎస్ఎంఈ సెక్టార్ కు సంబంధించి రూ.524 కోట్లు మంజూరు చేశారని, దీన్ని మరింత మెరుగుపరచాలని ఆర్బిఐ సూచించిన మేరకు రుణకల్పన ఉండాలని అన్ని బ్యాంకులకు సూచించారు.

ముఖ్యంగా జన సామ్రాట్ పోర్టల్ ద్వారా అన్ని రుణాల దరఖాస్తులను బ్యాంకులకు పంపించాలని సంబంధిత శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా డిఆర్డిఏ మెప్మా శాఖలు సమన్వయంగా సంఘాలకు అవగాహన కల్పించి పదివేల దరఖాస్తులను జన సామ్రాట్ పోర్టల్ ద్వారా బ్యాంకులకు చేరవేయాలని సూచించారు. ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలకు (పిఎం ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఎంటర్ప్రెనార్స్- పి ఎం ఎఫ్ ఎం ఈ) రుణాలు మంజూరు చేయాలని, అలాగే పీఎం సూర్య ఘర్ రుణాలులో ఇప్పటివరకు 253 మంది లబ్దిదారులకు సంబంధించి రూ.5కోట్లు మంజూరు కాగా, 232 దరఖాస్తులకు రూ.3.66 కోట్లు మంజూరు చేశారని మిగిలినది కూడా లక్ష్యం మేరకు అందజేయాలన్నారు. ఆర్థిక అక్షరాస్యత(సెంటర్ ఫర్ ఫైనాన్స్ లిటరసీ)లో భాగంగా ఆర్సెటి- డిఆర్డిఏ సమన్వయంగా కృషిచేసి లక్ష్యాలను అధిగమించాలన్నారు.

విద్యా రుణాలు, గృహ రుణాలలో లక్ష్యం మేరకు మంజూరు శాతం పెంచాలని తెలిపారు. ఆర్థిక చేకూర్పులో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామాలలో బ్యాంకు బ్రాంచ్ ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని బ్యాంకర్లకు సూచించారు. ఆర్థిక అక్షరాస్యత పై విస్తృత అవగాహన కల్పించాలని ఎల్డీఎంకు సూచించారు. ముద్ర రుణాలు, పీఎం విశ్వకర్మ, స్టాండ్ అప్ ఇండియా పథకంలలో ప్రగతిలో వెనుకబడకుండా లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. బ్యాంకర్లు సమర్థవంతంగా పని చేస్తేనే.. ఆర్థిక వ్యవస్థ మరింత దృఢంగా ఉంటుందన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల కోసం అనేక రకాలయిన సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని.. అందుకు సంబంధించి అన్ని రకాల బ్యాంకు శాఖలు ఆయా పట్టణ, గ్రామీణ పరిధిలో రుణ పథకాలకు అర్హత పొందిన లబ్దిదారులకు పెండింగ్ లేకుండా రుణాలు అందించాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. గ్రామాల పరిధిలో బ్యాంకింగ్ సేవలను విస్తృతం చేసి గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్, ఆర్థిక లావాదేవీలను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. సురక్షితమైన డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించాలని సూచించారు.

అర్హులైన యువ పారిశ్రామిక వేత్తలు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు లబ్ది చేకూర్చేలా రుణ సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రగతి సాధనలో తిరోగమనంలో ఉన్న ఆయా బ్యాంకు శాఖలు అందుకు కారణాలను తెలియజేయాలన్నారు. అలాగే.. బడుగు బలహీన వర్గాల వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన "స్టాండప్ ఇండియా", ముద్ర, గ్రామీణ ఖాదీబోర్డు వంటి ప్రభుత్వ పథకాలతో పాటు.. పంట రుణాలు, విద్యా రుణాలను లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు.

అంతేకాకుండా.. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాలపై.. ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ బ్యాంకు అధికారులకు సూచించారు. ప్రతి గ్రామంలో రైతులు, మహిళా సంఘాలు, విద్యార్థులకు బ్యాంకింగ్, ఆర్థిక లావాదేవీలపై అవగాహన పెంపొందించే కార్యక్రమాలను తరచూ నిర్వహించాలన్నారు. పిఎం కిసాన్ లబ్ధిదారులకు కేసిసి మంజూరుకు సంబంధించి ప్రత్యేక క్యాంప్ లు నిర్వహించి కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలన్నారు.

కార్యక్రమంలో ముందుగా.. జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్... డిసిసి, డిఎల్ఆర్సి సమావేశం కు సంబంధించిన అజెండా వివరాలను, ఆయా అంశాలలో బ్యాంకుల సాధించిన ప్రగతిని కలెక్టర్ కి వివరించారు.

ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజరు రమణ కుమార్, ఆర్బిఐ మేనేజర్ రోహిత్ అగర్వాల్, నాబార్డ్ ఏజీఎం అనురాధ , ఆర్సెట్టి డైరెక్టర్ శాంతి ప్రియ, వివిధ బ్యాంక్ మేనేజర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, డిక్కీ, డిఐఏ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## నూతన కలెక్టర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి కొన్ని సమస్యల మీద వినతి పత్రాలను అందజేసిన సమాచార హక్కు జిల్లా అధ్యక్షుడు ,ఉపాధ్యక్షుడు మరియు కమిటీ సభ్యులు

అనంతపురం, సెప్టెంబర్ 24 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమాచార హక్కు పరిరక్షణ జిల్లా అధ్యక్షుడు హొన్నూరప్ప ఉపాధ్యక్షుడు కోటేగంటి నబి రసూల్ మరియు కమిటీ సభ్యులు
నూతనంగా జిల్లాకు వచ్చిన జిల్లా కలెక్టర్ శ్రీ ఓ ఆనంద్ మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించి అనంతరం కలెక్టర్ శాలువాతో సన్మానించడం జరిగినది అనంతపురం జిల్లాలో సమాచార హక్కు చట్టం పైన పనిచేస్తున్న సంఘం ఉండడం చాలా ఆనందంగా ఉందా అని. నెల్లూరు జిల్లాలో ఎటువంటి సంఘాలు లేవు అని కలెక్టర్ తెలియ చేయడం జరిగింది
కేరళ రాష్ట్రం అందులోనూ అభివృద్ధి చెందిన మల్లాపురం జిల్లా నుండి మా జిల్లాకు రావడం చాలా సంతోషంగా ఉంది దేశంలోనే అత్యంత వెనుకబడిన జిల్లాగా ప్రసిద్ధిగాంచిన అనంతపురం జిల్లాను కూడా మీ సొంత జిల్లా మాదిరి అభివృద్ధి చేయాలని ఆ వైపుగా మీరు కృషి చేయవలసిందిగా సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నామని తెలియజేయడం జరిగింది అందులకు కలెక్టర్ అభినందనలు తెలియజేయడం జరిగింది



ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ అంకె రామలింగమయ్య, బి అనంత కుమారి, హుస్సేన్ పీరా,జాయింట్ సెక్రెటరీ మనోజ్ కుమార్, కల్చరల్ సెక్రెటరీ రషీద్, సింగనమల మండలం కన్వీనర్ రాజ కుల్లాయప్ప మరియు కళ్యాణదుర్గం కన్వీనర్ గోవిందరాజులు పాల్గొనడం జరిగింది

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఆపాలని క్లాక్ టవర్ వద్ద నిరసనలు

అనంతపురం, సెప్టెంబర్ 24 (అనంత ప్రభ)
అనంతపురం అనంతపురం.జై భీమ్ భారత్ పార్టీజిల్లా అధ్యక్షులు రామప్ప నాయక్,కొడవండ్ల నరష్ ఆధ్వర్యంలో అనంతపురం టవర్ క్లాక్ నందు రాష్ట్రంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఆపాలని బుధవారం అనంతపురం క్లాక్ టవర్ వద్ద జై భీమ్రావ్ భారత్ పార్టీ ఆధ్వర్యంలో వివిధ నాయకులు నిరసనలు తెలిపారు.

ఈ సందర్భంగా రైతు కూలీ సంఘం నాయకులు కిష్టప్ప పిడిఎస్యు నాయకులు వీరేంద్ర మాట్లాడుతూ.. రాష్ట్రంలో తెలుగుదేశం ఇండియా ప్రభుత్వం రాగానే విద్యావ్యవస్థలకు పెద్దపీట వేస్తామని మెడికల్ కళాశాలల ప్రైవేటుకరణ నిర్ణయంతో విద్యావ్యవస్థ నడ్డి విరుస్తున్నారని ఆగ్రహం




వ్యక్తం చేశారు.విద్య శాఖ మంత్రి నారా లోకేష్ తమ యువ గళ్ళం పాదయాత్ర లొ లెక్కలేని హామీలు ప్రజలకు చెప్పిన మాటలు మరచిపోయి అధికారం రాగానే హామీలు మరచి విద్యార్థుల జీవితాలతో ఆడుకోవడం మీ ప్రభుత్వం వెన్నుతో పెట్టిన విద్యగా వుంది.మీ పాదయాత్రలో వేలేకర్లకు ఎన్నో హామీలు ఇప్పుడు ఏమి ఇచ్చిరుకూటమి ప్రభుత్వం వచ్చినాటినుండి ప్రజలకు నిరాశ తప్ప సంతోషం లేదు అంటూ పత్రిక ముంకంగా తెలిపారు

## చోళ సముద్రం,తిమ్మాపురం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం






కూడేరు, సెప్టెంబర్ 24 (అనంత ప్రభ)
కూడేరు మండలంలోని చోళ సముద్రం, తిమ్మాపురం గ్రామాల్లో బుధవారం రోజున పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు యూరియా వినియోగం, మట్టి నమూనా పరీక్షల ఆధారంగా ఎరువుల వాడకం గురించి అవగాహన కల్పించారు.జిల్లా రిసోర్స్ సెంటర్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ శ్రీమతి పద్మలత గారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ అధికంగా యూరియా ను వాడటం వలన మట్టి సారవంతత క్షీణించి, భవిష్యత్ పంటల ఉత్పాదకత దెబ్బతింటుందని వివరించారు. శాస్త్రీయ పద్ధతల్లో, సాయిల్ హెల్త్ కార్డ్ సూచనల ప్రకారం ఎరువులను వాడితేనే పంటలు ఆరోగ్యంగా పెరుగుతాయని రైతులకు సూచించారు.ఈ సందర్భంగా చోలసముద్రం గ్రామంలో 12.6 మెట్రిక్ టన్నుల యూరియాను మరియు పి.నారాయణపురం గ్రామంలో 6.3 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సాఫీగా పంపిణీ చేశారు. ప్రతి అర్హత కలిగిన రైతు తన అవసరానికి అనుగుణంగా యూరియాను పొందేలా చర్యలు తీసుకున్నారు.
కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణాధికారులు రైతు సేవా కేంద్ర ఇన్చార్జీలు అర్చనా, జయప్రకాశ్, రాజ్‌కుమార్, టీడీపీ మండల కన్వీనర్ మురళి, చోలసముద్రం గ్రామ సర్పంచ్ మరియు రైతులు పాల్గొన్నారు.అలాగే, ఈరోజు కూడేరు మండలంలో అన్ని రైతు సేవా కేంద్ర ఇన్చార్జీలతో కలిసి పంట భీమా సంబంధిత క్రాప్ కట్టింగ్ ఎక్స్పెరిమెంట్ శిక్షణ కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశా పాల్గొని, శాస్త్రీయ పద్ధతుల్లో క్రాప్ కట్టింగ్ ఎక్స్పెరిమెంట్లు నిర్వహించడం, డేటా సేకరణ ప్రాముఖ్యత మరియు పంట భీమా ప్రయోజనాలపై మార్గదర్శకాలు అందించారు.

## జీపీల 2.0 అభివృద్ధి పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎంపీడీవో

కూడేరు, సెప్టెంబర్ 24 (అనంత ప్రభ)
కూడేరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు బుధవారం రోజున గ్రామ పంచాయతీలలోనే వివిధ అభివృద్ధి పనులపై అన్ని శాఖల ప్రభుత్వ అధికారులతో క్షేత్రస్థాయిలో 9 రకాల అభివృద్ధి సూచికాలపై ఎంపీడీవో మండలం లోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులకు మరియు గ్రామ పంచాయతీల సెక్రటరీలకు ఎంపీడీఓ కార్యాలయం లోని మీటింగ్ హాల్ లో పంచాయతీ అభివృద్ధి సూచిక (పి ఎ ఐ 2.0) మరియు 9 థీమ్స్ పై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.
ఈ శిక్షణలో సర్పంచులకు పేదరిక నిర్మూలన, ఆరోగ్యం, బాలల సంక్షేమం, నీటి నిర్వహణ, శుభ్రత-పర్యావరణ పరిరక్షణ, మౌలిక సదుపాయాలు, సామాజిక న్యాయం, సుశాసనం, మహిళా సాధికారత వంటి అంశాలపై విపులమైన అవగాహన కల్పించారు.గ్రామ పంచాయతీలు ప్రజలకు అందించే సేవలను మరింత పారదర్శకంగా,




సమర్థవంతంగా చేయడమే ఈ శిక్షణ లక్ష్యం అని ఎంపీడీవో కుళాయి స్వామి అధికారులుకు తెలిపారు. అనంతరం
పి.నారాయణపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ కుమ్మతి హనుమంతరెడ్డి మాట్లాడుతూ ఈ గ్రామ అభివృద్ధి సూచికల ఆధారంగా ప్రతి పంచాయతీ పనితీరును అంచనా వేసి, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలు రూపొందించడానికి ఈ శిక్షణ చాలా ఉపయోగ పడుతుందని భవిష్యత్తులో పి ఏ ఐ 2.0....9 థమ్స్ లోనే వివిధ అభివృద్ధి సూచిక కార్యక్రమాలను గ్రామ పంచాయతీలలో త్వరలోనే సాధ్యమైనంత వరకు అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని ఆయన అన్నారు.

## దేవీ నవరాత్రులలో శ్రీ నేత్ర ఫర్టిలైజర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



కమ్మూరు , సెప్టెంబర్ 24 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని కమ్మూరు గ్రామంలో దేవీ నవరాత్రులు సందర్భంగా గార్లదిన్నె మండలం శ్రీ నేత్ర ఫర్టిలైజర్స్ అనిల్ కుమార్ రెడ్డి కమ్మూరు గ్రామం పెద్దమ్మ మారెమ్మ గుడికి నవరాత్రుల సందర్భంగా గ్రామ ప్రజలు భోజనాలు భోంచేయడానికి 200 ప్లేట్లు కమ్మూరు గ్రామ సర్పంచ్ చిన్న రంగారెడ్డి సమక్షంలో వితరణ చేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో. ఎక్కులూరి పెద్ద రంగారెడ్డి. రాము.రమేష్.రెడ్డి నరసింహులు. పల్లె నారాయణస్వామి. బండి రామాంజనేయులు.శ్రీనివాస్ నాయుడు.షణ్ముఖ. వంట మాస్టర్ ఈశ్వరయ్య. ఎర్రపురెడ్డి.అనిల్ కుమార్.దాసరి గణేష్. గోవిందు. పోలయ్య. బెలూగూరి కృష్ణమూర్తి. కుమ్మరి ధనుంజయ. కుమ్మరి బసప్ప తదితరులు పాల్గొన్నారు.


## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి హుండీ లెక్కించగా 11,31235 రూపా ఆదాయం



ఆత్మకూరు, సెప్టెంబర్ 24 (అనంతప్రభ)

అనంతపురం జిల్లా , ఆత్మకూరు మండలం , పంపనూరు గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు 24-09-2025 వ తేదీ బుధవారం ఉదయం 10-00 గంటలకు ఆలయ కార్యనిర్వహణాధికారి బి. బాబు ఆధ్వర్యంలో అనంతపురం డివిజన్ పర్యవేక్షణ అధికారి శ్రీ వన్నూర్ స్వామి పర్యవేక్షణ లో దేవస్థానము లో హుండీ లెక్కింపు నిర్వహించగా మూడు మాసములకు గాను రూ.11,31,235-00 /- అక్షరాలా - పదకొండు లక్షల ముప్పై ఒక్క వేల రెండు వందల ముప్పై ఐదు రూపాయలు/- ఆదాయము వచ్చింది.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు , ఆలయ సిబ్బంది , వీరభద్ర మరియు భ్రమరాంబ సేవా సమితి సభ్యులు , గ్రామ పెద్దలు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాకెట్ల పిహెచ్సిలో కట్లపాముల బెడద, బెంబేలెత్తుతున్న వైద్య సిబ్బంది



ఉరవకొండ, సెప్టెంబర్ 24 (అనంత ప్రభ)

ఉరవకొండ మండలం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిత్యం పాముల బెడదతో వైద్య సిబ్బంది బెంబేలెత్తుతున్నారు. స్థానికంగా ఉన్నటువంటి రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బిల్డింగ్ శిథిలావస్థకు చేరుకోవడం, చుట్ట ప్రక్కల పంట పొలాలు, దాంతో నిత్యం పాముల బెడద ఎక్కువైందని పీహెచ్సీలోకి విషపురుగులు తరుచూ ప్రవేశిస్తుండడంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని బిక్కు బిక్కు మంటూ విధుల నిర్వహించాల్సి వస్తోందని భయాందోళన చెందుతున్నారు. నిన్నటి రోజున బుధవారం ఒక కట్లపాము పీహెచ్సీలోకి రావడంతో కలకలం రేపింది. దాంతో వైద్య సిబ్బంది భయపడి పరుగులు తీశారు. విష పురుగులు ప్రవేశిస్తుండడంతో వైద్య సిబ్బందికి ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా ఉన్నత వైద్యాధికారులు, సంబంధిత జిల్లా స్థాయి అధికారులు ఇక్కడ నెలకొంటున్నటువంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఇటీవల నిర్మించినటువంటి కొత్త భవనంలోకి ఆరోగ్య కేంద్రాన్ని వీలైనంత త్వరగా తరలించాలని వైద్య సిబ్బంది కోరారు.

## ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి



పుట్టపర్తి, సెప్టెంబర్ 24 (అనంత ప్రభ)

జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

బుధవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్

మాట్లాడుతూ... జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి.. విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు అయిన పారిశ్రామిక రంగాన్ని.. మరింత అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహకాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. అదే దిశగా జిల్లాలో కూడా పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టం చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఇండస్ట్రియల్ పాలసీకి అనుగుణంగా జిల్లా ఆర్థిక అభివృద్ధికి దోహద పడేలా.. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వనున్నట్లు తెలిపారు. కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగిడాలనుకున్న వారికి ఆర్థిక ప్రాత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లతో సమన్వయం చేయడం జరుగుతుందన్నారు.

పరిశ్రమల ప్రమోషన్ కు సంబందించి ఇంకా ఏవైనా అప్లికేషన్లు పెండింగ్ లో ఉంటే.. వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువతకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపనపై అవగాహన పెంపొందించాలన్నారు.

సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా క్రొత్తగా పరిశ్రమల స్థాపన కై వచ్చిన అనుమతులను సమీక్షించారు. వివిధ పరిశ్రమలకు సంబంధించి రాయితీలను మంజూరు చేయడం జరిగింది.

జిల్లా లో ప్రపంచ బ్యాంకు వారి ఆర్థిక సహకారంతో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యములో ర్యాంప్ పతకము ద్వారా వివిధ అవగాహన సదస్సులను విజయవంతగా నిర్వయించాలని కలెక్టర్ గారు ఆదేశించారు.

భారత ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి జిల్లాలో కొత్త క్లస్టర్లను గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

అమలులో ఉన్న పెద్ద మరియు మెగా పరిశ్రమల యూనిట్ల విజయవంతమైన గ్రౌండింగ్ కోసం వాటితో పర్యవేక్షణ మరియు సమన్వయం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం జె. నాగరాజ , జిల్లా ఫ్యాక్టరీల అధికారి రాధాకృష్ణ, ఏపీఐఐసీ జెడ్ ఏం, విద్యుత్ శాఖ ఏ ఈ, ఏపీ ఎస్ ఎఫ్ సి బ్రాంచ్ మేనేజర్ అన్సారీ, జిల్లా కల్యుషనివారణ అధికారి తదితరులు

పాల్గొన్నారు

## నూతన వదువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం, సెప్టెంబర్ 24 (అనంత ప్రభ)

అనంతపురం.అనంతపురం కూటమి యమ్.యల్.ఏ.దగ్గుపాటి ఈరోజు పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో జరిగిన రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు గారి కుమార్తె శ్రీజ వెడ్స్ దుర్గా హరిహర సాయిల వివాహ రిసెప్షన్ వేడుకకు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, సహచర ఎమ్మెల్యేలు, టిడిపి నాయకులతో కలసి పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించిన అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ ఈ పెళ్లి వేడుకలో పాలుగొని వదువర్లుఇద్దరి కి ఆశీర్వదంతెలిపారు.

## నూతన కలెక్టర్ - ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన హరీష్



ధర్మవరం, సెప్టెంబర్ 24 (అనంత ప్రభ)

శ్రీ సత్య సాయి జిల్లా నూతన కలెక్టర్ శ్యాం ప్రసాద్ గారిని, అలాగే జిల్లా నూతన ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ గారిని మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా హరీష్ బాబు ధర్మవరం నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, ముఖ్యంగా పట్టణాభివృద్ధి, మౌలిక వసతులు, శుద్ధమైన త్రాగునీటి సరఫరా, రహదారి విస్తరణ, డ్రైనేజీ సమస్యలు, అలాగే చట్టసమస్యలు వంటి అంశాలను కలెక్టర్ మరియు ఎస్పీ గార్ల దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధి కొరకు ప్రభుత్వం నుండి లభించే నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవడంపై, ప్రజా సమస్యలకు త్వరితగతిన పరిష్కారాలు లభించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నూతన కలెక్టర్ మరియు ఎస్పీ గార్లు ఈ సందర్భంలో స్పందిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం, శాంతి భద్రతల పరిరక్షణ, అభివృద్ధి కార్యక్రమాల అమలు కోసం తాము కృషి చేస్తామని హామీ ఇచ్చారు.







## సమ్మర్‌లో ఈ కోల్డ్ కాఫీలతో బరువు తగ్గడం ఖాయం..



కాఫీ.. ఉదయాన్నే ఇది గొంతులో పడనిదే చాలా మందికి చాలా పనులు అవ్వవు. అంతలా దీనికి అడిక్ట్ అయిపోతారు. ఓ రకంగా ఇది స్ట్రెస్ బస్టర్ చాలా మందికి. దీనిని తాగడం వల్ల చాలా లాభాలు ఉన్నాయి. అయితే, ఏదైనా ఎప్పుడు, ఎలా, ఎంత తీసుకోవాలో అలానే చేయాలి. లేకపోతే రిజల్ట్స్ తేడా కొడతాయి. ఇప్పుడు ఈ సమ్మర్‌లో నార్మల్ కాఫీ కాకుండా, వెయిట్ తగ్గించే వెయిట్ లాస్ గురించి తెలుసుకుందాం.

కోల్డ్ కాఫీ..

ఈ కాఫీని కొద్ది మంది ఇష్టపడతారు. అయితే, సమ్మర్‌లో వేడిని తగ్గించి రిఫ్రెష్‌గా ఫీల్ అయ్యేందుకు కాఫీ లవర్స్ నార్మల్ కాఫీ బదులు దీనికి షిఫ్ట్ అవుతారు. దీనిని తాగడం వల్ల ఓ మైనస్ పాయింట్ ఏంటంటే.. ఇది క్యాలరీలను అమాంతం పెంచుతుంది. అయితే, అలా కాకుండా ఈ రుచిని ఆస్వాదిస్తూనే.. బరువు తగ్గాలంటే కొన్ని స్పెషల్ కాఫీల గురించి మీరు తెలుసుకోవాల్సిందే.

కోల్డ్ బ్రూయింగ్..

ఈ కాఫీ గింజలను గది ఉష్ణోగ్రత కంటే తక్కువగా ఉన్న నీటిలో 20 గంటల కంటే ఎక్కువసేపు ఉంచి తయారు చేస్తారు. దీనిని ఇంట్లోనే ఈజీగా ఎలా చేయాలంటే మీరు చేయాల్సిదిల్లా 1:12 నిష్పత్తితో రాత్రి నీటిలో కాఫీ గింజలను ఉంచి వాటిని మిక్సీ పట్టండి. దీనిని మీరు ఓ కేజి వరకూ చేసుకుని ఫ్రిజ్‌లో కూడా పెట్టుకోవచ్చు. దీనిని తీసుకుని కాఫీలా చేసుకుని పాలు లేకుండా. తీపి కోసం షుగర్, బెల్లం పొడి, తేనె వేసుకోవచ్చు. అయితే లేకుండా తాగితే బెటర్. ఒక వేళ తాగలేమనుకుంటే కాస్తా తక్కువ పరిమాణంలో షుగర్ ఆల్టర్నేటివ్స్ వేసి కొద్దిగా నిమ్మరసం వేసుకుని తాగండి. దీని వల్ల బరువు తగ్గుతారు.



దాల్చిన చెక్క కాఫీ..



దాల్చిన చెక్కలో ఎన్నో గుణాలు ఉన్నాయి. అవి బరువుని ఈజీగా తగ్గిస్తాయి. కప్పు బ్లాక్ కాఫీకి ఎస్ప్రెస్సో షాట్, చిటికెడు దాల్చిన చెక్క పొడి కలపండి. దీని వల్ల ఫ్యాట్‌ని కరిగించే కాఫీని త-యారు చేసుకోవచ్చు. దీని వల్ల మెటబాలిజం పెరుగుతుంది. దాల్చిన చెక్కలోని యాంటీ ఆక్సిడెట్స్ కెఫిన్‌తో కలిసి బరువు తగ్గించడాన్ని స్పీడ్‌గా చేస్తుంది.

## వేసవిలో రాగి జావ తాగితే ఎనర్జీతో పాటు ఆరోగ్యం కూడా



వేసవికాలంలో త్వరగా నీరసించిపోతారు. ఎండలో కాసేపు అలా వెళ్లివచ్చారంటే ఎనర్జీ అంతా కోల్పోయి నీరసంగా మారిపోతారు. అలాగే ఎండాకాలంలో ఏమీ తినాలనిపించదు. ఎక్కువగా దాహం వేస్తూ ఉంటుంది. అలా అని ఏదీ తినకుండా ఉంటే త్వరగా నీరసించిపోతాం. ఎండాకాలంలో డీహైడ్రేషన్ కు గురికావడం, వడదెబ్బ బారిన పడటం ఎక్కువగా జరుగుతుంది. వేసవికాలంలో ఉదయం తీసుకునే ఆహారం రోజంతా హుషారుగా పని చేయడానికి కావాల్సిన శక్తిని అందించేలా ఉండాలి. అందుకే వేసవి కాలంలో రాగి జావ తాగాలని న్యూట్రిషనిస్టులు సూచిస్తుంటారు.దీని వల్ల తక్షణ శక్తి రావడంతో పాటు, రోగనిరోధక శక్తి మెరుగుపడటం, శరీరానికి కావాల్సిన పోషకాలను అందిస్తుంది.

కాల్షియం సమృద్ధిగా ఉంటుంది: నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ స్టడీస్ ప్రకారం, ఇతర మిల్లెట్లు ధాన్యాలతో పోలిస్తే రాగుల్లో కాల్షియం ఎక్కువగా ఉంటుంది. పాలు కాకుండా కాల్షియం ఎక్కువగా ఉండేది రాగుల్లోనే. డయాబెటిస్ నియంత్రణలో సహాయపడుతుంది: గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వల్ల ఆకలి తక్కువగా వేస్తుంది. జీర్ణక్రియ వేగాన్ని మెయింటైన్ చేస్తుంది. రక్తంలో చక్కెర పరిధిని నియంత్రణలో ఉంచుంతుంది. రక్తహీనతతో పోరు: రాగుల్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. రక్తహీనత ఉన్న వారు, తక్కువ హిమోగ్లోబిన్ స్థాయిలు ఉన్న వారికి రాగి జావ ఒక వరం లాంటిది. ఇందులోని ఐరన్ రక్తహీనతను తగ్గిస్తుంది.

బరువు తగ్గడంలో సహాయం: రాగుల్లో అధిక మొత్తంలో ఉండే డైటరీ ఫైబర్ పొట్టను ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది. దీని వల్ల ఆకలి తగ్గుతుంది. ఇలా బరువు తగ్గడానికి దారితీస్తుంది. చర్మం సంరక్షణ: రాగుల్లో ఉండే మెథియోనిన్, లైసిన్ వంటి కీలక అమైనో ఆమ్లాలు చర్మ కణజాలాన్ని కాపాడతాయి. చర్మం ముడతలు పడకుండా చూస్తాయి. శరీరాన్ని రిలాక్స్ చేస్తుంది: ఆందోళన, డిప్రెషన్, నిద్రలేమితో బాధపడుతున్న వారు క్రమం తప్పకుండా రాగులు తీసుకుంటే మంచి ఫలితం ఉంటుందని మెడ్ ఇండియా 2000లో నిర్వహించిన అధ్యయనం పేర్కొంది. గ్లూటెన్ ఉండదు: గోధుమలతో పోలిస్తే రాగులు చాలా సులభంగా జీర్ణమవుతాయి. ఇందులో గ్లూటెన్ ఉండదు. ఇది శరీరంలో మరింత ఆల్కలీన్ మీడియంను సృష్టిస్తుంది.

రాగి జావ తయారీ విధానం: లి రాగి పిండిని ముందుగా కొన్ని నీళ్లలో వేసి ఉండలు లేకుండా కలుపుకోవాలి. లి మరో గిన్నె తీసుకుని అందులో నీళ్లు పోసి స్టవ్ పై పెట్టుకోవాలి. లి నీళ్లు మరిగేటప్పుడు ముందుగా నీటిలో ఉండలు లేకుండా కలిపి పెట్టుకున్న రాగి పిండిని ఈ నీటిలో వేసుకోవాలి. లి తగినంత ఉప్పు, తగినంత మజ్జిగ వేసుకోవాలి. లి ఆ మిశ్రమం దగ్గరికి వచ్చేంత వరకు కలుపుతూ ఉండాలి. లి తర్వాత స్టవ్ పై నుండి దించి చల్లార్చుకోవాలి. లి కొత్తిమీర, పుదీనా వేసుకుంటే రాగి జావ సిద్ధమైనట్లే. లి కొద్దిగా కారంగా కావాలనుకుంటే కారం వేసుకుని రాగి జావను తాగొచ్చు.

## వడదెబ్బ తగిలిన వెంటనే చేయాల్సిన ప్రథమ చికిత్స ఇదే



అధిక వేడిని శరీరం తట్టుకోలేక వడదెబ్బ బారిన పడుతుంది. శరీరంలో ఎలక్ట్రోలైట్స్ తగ్గి, డీహైడ్రేషన్ బారిన పడడం వల్ల వడదెబ్బ కలుగుతుంది. బయట ఉష్ణోగ్రతలు పెరుగుతున్నప్పుడు శరీరం తనలోని వేడిని నియంత్రించుకోలేక విఫలమవుతుంది. అలాంటి సమయంలోనే వడదెబ్బలాంటి ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడతాయి. వెంటనే ప్రథమ చికిత్స చేస్తే వారిని ప్రాణాపాయ పరిస్థితి నుంచి కాపాడుకోవచ్చు.

వడదెబ్బ లక్షణాలు

వడదెబ్బ తగిలిన వెంటనే శరీర ఉష్ణోగ్రత పెరిగిపోతుంది. ఒక్కోసారి 104శీ ఫారెన్ హీట్ దాటుతుంది. అపస్మారక స్థితిలోకి చేరుకుంటారు. గుండె వేగంగా కొట్టుకోవడం, శ్వాస వేగంగా లేదా తక్కువగా తీసుకోవడ, రక్తపోటు పెరగడం లేదా తగ్గడం, చెమట పట్టకపోవడం, వికారం, వాంతులు కావడం, స్పృహ కోల్పోవడం వంటివన్నీ జరుగుతాయి. వడదెబ్బ తగిలిన వెంటనే ప్రాథమిక చికిత్సను అందిస్తే వారిని కాపాడుకోవచ్చు.

ప్రథమ చికిత్స ఇలా...

వడదెబ్బ తగిలిన రోగిని చల్లని నీటిలో ముంచిన వస్త్రంతో తుడవాలి. అలా శరీరం అంతా తుడుస్తూ ఉండడం వల్ల శరీర ఉష్ణోగ్రత తగ్గుతూ ఉంటుంది. శరీర ఉష్ణోగ్రత 101 డిగ్రీలు వచ్చే వరకు అలా చల్లని నీటితో వస్త్రంతో తుడుస్తూ ఉండాలి. చల్లని పానీయాలను అందించాలి. ఎటువంటి మందులు ఇవ్వకూడదు. గాలి తగిలేచోట ఉంచాలి. ఉప్పు కలిపిన మజ్జిగ లేదా గ్లూకోజ్ వాటర్ లో కాస్త ఉప్పు కలిపి తాగించడం మంచిది. ఓఆర్ఎస్ అందుబాటులో ఉంటే దాన్ని తాగిస్తే ఎంతో మేలు. ఈ పనులు చేస్తూనే మరోపక్క ఆసుపత్రికి తీసుకెళ్లే ఏర్పాట్లు కూడా చేయాలి. ఎందుకంటే కొంతమందిలో వడదెబ్బ తీవ్రంగా కొడితే ప్రాణానికే ప్రమాదం కావచ్చు.

ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

ఎండలు పెరిగిపోతున్న ఈ కాలంలో వడదెబ్బ కొట్టకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. బయట ఉష్ణోగ్రత అధికంగా ఉన్న సమయంలో ఎక్కువసేపు ఎండకు గురవ్వకపోవడమే మంచిది. బయటికి వెళ్లే ముందు చల్లని పానీ-యాలు తాగి వెళ్లాలి. కాఫీ, టీలకు దూరంగా ఉండాలి. మద్యాన్ని పూర్తిగా మానేయాలి. లేత రంగులో ఉండే వస్త్రాలు ధరించాలి. అవి వదులుగా ఉండేలా చూసుకోవాలి. ఎండలో బయటికి వెళ్లినప్పుడు వాటర్ బాటిల్ దగ్గర ఉంచుకోవడం అన్ని విధాలా మంచిది.

ఎండలు పెరుగుతున్నప్పటినుంచి రోజూ మజ్జిగ తాగడం అలవాటు చేసుకోవాలి. వడదెబ్బను తట్టుకునే శక్తిని పానీయాలు అందిస్తాయి. చల్లని పానీయాలు, మజ్జిగ తాగడం వల్ల శరీరంలో ఎలక్ట్రోలైట్స్ పడిపోకుండా ఉంటాయి. వేసవిలో ఆహారపు అలవాట్లను కూడా మార్చుకోవడం మంచిది. దాహాన్ని పెంచేసే మాంసాహారాన్ని, మసాలా నిండిన ఫుడ్‌కు, స్పైసీ ఫుడ్‌కు దూరంగా ఉండటం మంచిది.